## 15 రోజులకోసారి తెలంగాణ కేబినెట్ సమావేశాలు..!

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది ఇకపై ప్రతినెలా రెండుసార్లు కేబినెట్? సమావేశాలు నిర్వహించనుంది. 15 రోజుల ఒక్కసారి మంత్రివర్గ సమావేశాలు నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి నిర్ణయించారు. విధానపరమైన నిర్ణయాల విషయంలో ఆలస్యం లేకుండా వేగం పెంచాలని.. అందుకే రెండు మూడు నెలలకోసారి కాకుండా క్షేత్రస్థాయిలో అమలవుతున్న ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనులపై క్రమం తప్పకుండా కేబినేట్?లో సమీక్ష చేయాలని నిర్ణయించారు. మంత్రులతో ఎప్పటికప్పుడు చర్చించేందుకు వీలుగా రెండు వారాలకోసారి మంత్రి వర్గ సమావేశం ఉండేలా ఏర్పాట్లు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రతి నెలలో మొదటి, మూడవ శనివారం రోజున మంత్రివర్గ సమావేశం నిర్వహించేందుకు ఆలోచన చేస్తున్నారు. కాగా ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఇప్పటి వరకు 17 సార్లు కేబినేట్? భేటీలు జరిగాయి.

## విజన్ టు శ్రీకాళహస్తి 2029

ఉదయం ప్రతినిధి శ్రీకాళహస్తి జూన్ 6




శ్రీకాళహస్తిలోని పంచాయతీరాజ్ అతిధి గృహం నందు శుక్రవారం ఎమ్మెల్యే బొజ్జలసుధీర్ రెడ్డి ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజా దర్బార్ ను నిర్వహించారు, నియోజకవర్గంలో అనేకమంది వారివారి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని రాగా, ఎమ్మెల్యే వెనువెంటనే ఆ సమస్యలు పరిష్కరించవలసిందిగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు నాయుడు విజన్ 2047 లో ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి చేసి దిశగా కార్యాచరణ చేపడుతున్నారని ,తాను తన నియోజకవర్గంలో 2029 లోపల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే దిశగా అనేక నూతన కార్యాచరణ చేపడుతున్నానంటూ తెలియజేశారు, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా, స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి స్కిల్ డెవలప్మెంట్ ద్వారా వివిధ రకాల శిక్షణను ఇప్పించి వారికి ఉద్యోగ అవకాసం కల్పించే విధంగా, శిక్షణ తీసుకుని రోజుల్లో నిరుద్యోగ యువతకు ప్రభుత్వం స్టైఫండ్ ఇచ్చే విధంగా కార్యాచరణచేపడుతుందిని,తెలియజేశారు, కేంద్ర ప్రభుత్వం నుంచి శ్రీకాళహస్తి నియోజకవర్గ అభివృద్ధికి 23 కోట్ల రూపాయలు నిధులు మంజూరు అయ్యాయని ఆ నిధులతో శ్రీకాళహస్తి పట్టణంలో కొన్ని ప్రాంతాలను అభివృద్ధిపరిచే విధంగా సంబంధిత అధికారులతో ఇప్పటికే దశాదిశా కార్యక్రమాలు చేపట్టామని, తెలియజేశారు

## ప్రారంభానికి నోచుకోని... బిఎస్ఎన్ఎల్ సెల్ టవర్.

### అలంకార ప్రాయంగా దర్శనమిస్తున్న వైనం.

డుంబ్రిగుడ జూన్ 6 ఉదయం న్యూస్)



అల్లూరి జిల్లా ఏజెన్సీ వ్యాప్తంగా అక్కడక్కడ గ్రామాల్లో సమాచార వ్యవస్థను తొరగాత్తిగా మెరుగు పరిచేందుకు బిఎస్ఎన్ఎల్ సెల్ టవర్లు, జిఓ సెల్ టవర్లు నిర్మాణ పనులు చేపట్టారు. అయితే ఇవి ప్రారంభానికి నోచుకోక అలంకార ప్రాయంగా కొన్నిచోట్ల దర్శనమిస్తున్నాయి. కొల్లాపూటు పంచాయితీ కేంద్రంలో నాలుగు బిఎస్ఎన్ఎల్ సెల్ టవర్లు ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న సంబంధిత అధికారులు మాత్రం స్పందించటం లేదు. సెల్ సాంకేతికలు లోపం వల్ల అయ్యా గ్రామాల వినియోగదారులు సమాచారం ఇతరులకు చేరవేయటం( లేదా) తెలుసుకోవడం కోసం కొండలు గుట్టలు ఎక్కవలసిన దుస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతినెల రీఛార్జి డేటా వేసుకోవడం తప్ప దానివల్ల ఉపయోగం లేకుండ వృధాగా చేతి సొమ్ము పోతుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అత్యవసర సమయంలో ఆసుపత్రికి108 కి సమాచారం చేరవయ్యాలన్న, సుదూర ప్రాంతాల్లో ఉన్న బంధువులకు సమాచారం చేరవేయాలన్న సాంకేతిక లోపం వల్ల తరచు ఇబ్బందులు పడవలసిన పరిస్థితి ఏర్పడుతుందని సెల్ వినియోగదారులు పేర్కొంటున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కొల్లాపూటు పంచాయితీ కేంద్రంలో ఉన్న నాలుగు టవర్లను ప్రారంభోత్సవం చేసి వినియోగదారులకు సెల్ సాంకేతికలు లోపం నుంచి కష్టాలను తొలగించాలని పంచాయతీ ప్రజలు కోరుతున్నారు

## అంగరంగ వైభవంగా మైదుకూరు మార్కెట్ కమిటీ చైర్మన్గా ఏపీ రవీంద్ర ప్రమాణ స్వీకారం...

మైదుకూరు (బ్రహ్మంగారిమఠం )ఉదయం ప్రతినిధి



కడప జిల్లా మైదుకూరు మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్గా ఏపీ రవీంద్ర ప్రమాణ స్వీకారం శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగింది ఇంతకుముందు తన స్వగృహం నుంచి కదలి వచ్చి మైదుకూరు నాలుగు రోడ్ల కూడలి లో ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవరాయలు విగ్రహానికి పూలమాలలు వేసి భారీ ర్యాలీగా తరలి వెళ్లారు అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో12మంది డైరెక్టర్లతోపాటు చైర్మన్ ఏపీ రవీంద్ర ప్రమాణస్వీకార కార్యక్రమం... అత్యంత వైభవ్వేతంగా జరిగిందిఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఉద్దేశించి మైదుకూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏపీ రవీంద్ర మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీలో కష్టపడ్డ కార్యకర్తలు అందరికీ మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఎప్పుడు అండగా ఉంటారు సముచిత స్థానాన్ని కల్పిస్తా రన్నారు తనను ఆశీర్వదించడానికి వచ్చిన టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు స్నేహితులకు కృతజ్ఞతలు... రైతుల సంక్షేమానికి మార్కెట్ యార్డ్ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తా నాని చైర్మన్ రవీంద్ర పేర్కొన్నారు నాపై నమ్మకంతో మార్కెట్ యార్డ్ చైర్మన్ గా అవకాశం కల్పించిన సుధాకర్ యాదవ్ గారి నమ్మకాన్ని వమ్ము చేయ నన్నారుఅభివృద్ధి ఎజెండాగా మార్కెట్ యార్డును ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ గారి సహకారంతో అభివృద్ధి చేస్తానన్నారుతనకు పదవి వచ్చిన ఆనందం కంటే వైసీపీ ప్రభుత్వంలో తనను టిడిపి చైర్మన్ అభ్యర్థి ధనపాల జగన్ను టిడిపి శ్రేణులను నాయకులను ఇబ్బంది పెట్టిన సీఐ మధుసూదన్ గౌడ్ అవినీతి శాఖకు దొరికి సస్పెండ్ కావడం సంతోషంగా ఉందన్నారు..

## శ్రీశ్రీశ్రీ జ్ఞానసర్వతి అమ్మ వారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవములో పాల్గొన్న మాజీ మంత్రి.

ఉదయం న్యూస్ వనపర్తి



రాజపేట గ్రామము శ్రీశ్రీ రాజేశ్వరసహిత రాజేశ్వరస్వామి మరియు వీరాంజనేయ స్వామి దేవాలయములో 3రోజుల నుండి అత్యంతవైభవంగా శ్రీశ్రీశ్రీ జ్ఞానసర్వతి అమ్మ వారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమము ఘనంగా జరుగుతుంది.

ఉత్సవకమిటీ ఆహ్వానం మేరకు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వేదపండితులు ఆలయ మర్యాదలతో సాదరంగా ఆహ్వానించి ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ అత్యంత వైభవంగా నిర్వహించిన ఉత్సవ కమిటీ సభ్యులను సన్మానించి అభినందించారు.

నిరంజన్ రెడ్డి వెంట మాణిక్యం,మాధవ్ రెడ్డి,రఘువర్ధన్ రెడ్డి,మహేశ్వర్ రెడ్డి,చిట్యాల.రాము తదితరులు ఉన్నారు.

## వైకాపా వాళ్లకేనా..పింఛన్లు...మాకు లేవా..!?



టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తున్న సందర్భంలో కూటమి పాలనపై వివిధ సర్వేలు బయటకు వస్తున్నాయి. ఈ సర్వేలు ఎవరు చేయిస్తున్నారో..తెలియకపోయినా..ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత నెలకొందనే ప్రచారం చేస్తున్నాయి. అయితే..ఐదేళ్లకు ఎన్నికైన ప్రభుత్వంపై ఏడాదిలోనే అసంతృప్తి అంటే నమ్మే పరిస్థితి కాదు. కానీ..టిడిపి గెలుపుకోసం ప్రాణాలకు తెగించి పనిచేసిన ఆ పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరుల్లో మాత్రం పార్టీ పెద్దలపై అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. పార్టీ కోసం పనిచేసిన తమకు కూటమి ప్రభుత్వం ఏమీ చేయడం లేదన్నది వారి ప్రధాన ఫిర్యాదు. ఈ ఫిర్యాదు కూడా గ్రామీణ ప్రాంతాల్లో బలంగా ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో ఇలా ఫిర్యాదులు రావడానికి ప్రధాన కారణం..ప్రభుత్వం ఇస్తోన్న పింఛన్లు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సామాజిక పింఛన్లను భారీగా పెంచింది. అయితే ఈ పింఛన్లు పెంపు ప్రతిఫలాన్ని ఎక్కువగా వైకాపాకు చెందిన వారు పొందుతున్నారనే భావన గ్రామీణ ప్రాంతాల్లో ఉంది. వాళ్లే ఎందుకు ఎక్కువ పొందుతున్నారంటే..గత జగన్ ప్రభుత్వంలో వైకాపా వారు అయితే..ఎటువంటి అర్హతలు లేకపోయినా..పింఛన్లు పొందారు. గ్రామీణ ప్రాంతాల్లోని వైకాపా నాయకులు తమ పార్టీ వారికి పింఛన్లు అందించారు. వాలంటీర్ల సహాయంతో...దొంగ సర్టిఫికెట్లు పుట్టించి, అన్ని నియమనిబంధలను తుంగలో తొక్కి వారికి ఫింఛన్లు మంజూరు చేయించారు. దీంతో ఇప్పుడు పింఛన్లు పొందుతున్నవారిలో వైకాపా వారే ఎక్కువగా ఉన్నారు.అప్పట్లో అర్హత ఉన్న టిడిపి వారికి పింఛన్లు అందకుండా వాళ్లు అడ్డుకున్నారు. అయితే..తమ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత తమకు ఫింఛన్లు వస్తాయని, అప్పట్లో దొంగ పత్రాలతో పింఛన్లు పొందిన వైకాపా వారి పింఛన్లు తొలగిస్తామని అప్పట్లో టిడిపి వర్గీయులు భావించారు. అయితే కూటమి ఘనవిజయం సాధించి అధికారంలోకి వచ్చిన తరువాత టిడిపి వర్గీయులు అనుకున్నవేవీ కాలేదు. తమకు కొత్తగా పింఛన్లు రాలేదు..వైకాపా వాళ్లుకు ఆగలేదు. తమ ప్రభుత్వం వచ్చినా..వైకాపా వాళ్లు అక్రమంగా పింఛన్లు పొందడం వీరిలో అసంతృప్తికి కారణ మవుతోంది. వైకాపా అధికారంలో ఉన్నప్పుడు వాళ్లు దర్జాగా పింఛన్లు పొందారు..ఇప్పుడూ పొందుతున్నారు..తమకు మాత్రం అప్పుడూ లేవు..ఇప్పుడూ

లేవు..అంటూ నిర్వేదాన్ని వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యేలు, స్థానిక నాయకులు కూడా ఈ విషయాన్ని పట్టించుకోవడం లేదు. దాంతో వారు ప్రభుత్వంపై అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే కనీసం ప్రతి గ్రామంలో పార్టీ సానుభూతిపరులకు కనీసం కొత్తగా పది పింఛన్లైనా ఇప్పిస్తే..వాళ్లలో ఉన్న అసంతృప్తి తగ్గే అవకాశం ఉంది. కానీ..వాళ్లు మాత్రం తమ వ్యాపారాలు, తమ సంపాదనపైనే దృష్టిపెడుతున్నారు కానీ..వీరిని పట్టించుకోవడం లేదు. పైస్థాయిలో వాళ్లుకు ఇది అర్థం అవుతుందో లేదో..తెలియదు. ఒకవేళ అర్థం అయినా...బడ్జెట్ పెరుగుతుందన్న భావనతో నోరు మెదపడం లేదేమో...? మొత్తం మీద పింఛన్ల వ్యహారంలో..టిడిపి సానుభూతిపరుల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తం అవుతోందన్నది మమ్మాటికీ నిజమే.

## కే డి సి సి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి ప్రమాణస్వీకారం





ఉదయం ప్రతినిధి కర్నూలు

నేడు జరిగిన కే డి సి సి బ్యాంక్ చైర్మన్ గా ఎదురూరు విష్ణువర్ధన్ రెడ్డి ప్రమాణ స్వీకారోత్సవ సందర్భంగా జరిగిన పాత్రికేయ సమావేశంలో స్వాగతోపా న్యాసంలో బ్యాంకు సీఈఓ రామాంజనేయులు మాట్లాడుతూ రిజర్వ్ బ్యాంక్ నామ్స్ తో నడుస్తున్న కే.డీ.సీ. బ్యాంకు 13 జిల్లాల్లోకి విస్తరించిందని .నేడు బ్యాంకింగ్ రంగంలో ఐదవ స్థానంలో ఉందన్నారు వేలకోట్ల టర్నోవర్ తో ఈ బ్యాంకు లాభాల్లో ఉన్నట్లు చెప్పారు. 2002లో వచ్చిన లాభాలతో బ్యాంకు ప్రతిష్ట ఎంతో పెరిగిందని ఆయనతెలిపారు. చైర్మన్ గురించి మాట్లాడుతూ పక్షపాతి ,నిగర్వి ,స్నేహశీలి, రైతాంగ కుటుంబానికి చెందిన వ్యక్తి ని చైర్మన్గా ప్రభుత్వం ఎంపిక చేసినందుకు ఆయన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తూ చైర్మన్ అభినందించారు .అలాగే బ్యాంకులో 200మంది సహకార సంఘం లో 400 మంది సిబ్బంది ఉన్నారని బ్యాంకు ప్రగతికి మేమంతా మీ వెంట ఉంటామని చైర్మన్ కు తెలిపారు .కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తిక్కా రెడ్డి మాట్లాడుతూ ఈ పదవి విష్ణువర్ధన్ రెడ్డికి సరిపోదని అయినా ఇది రైతాంగానికి ఎంతో అణువుగా సేవ చేసే భాగ్యం దక్కుతుంది కాబట్టి విష్ణువర్ధన్ రెడ్డి ఒప్పుకున్నారని. మున్ముందు మరెన్నో ఉన్నత పదవులు విష్ణు వర్ధన్ రెడ్డి పొందాలన్నదే నాకాంక్ష అన్నారు . కోడుమూరు ఎమ్మెల్యే దస్తగిరి మాట్లాడుతూ పదవులు కాదు ప్రజాసేవ ముఖ్యమన్న మా నేత విష్ణువర్ధన్ రెడ్డి నా గెలుపుకు చేసిన కృషి నా జీవితంలో మరువలేనిదన్నారు. నాడు మా యువనేత రాజా కోరుకున్నట్లుగా ఎమ్మెల్యేగా నన్ను పంచ లింగాల నాగరాజును ఎంపీగా చేయాలన్న లక్ష్యం ఆయనలో ఉండేది. మా యువనేత రాజా లక్ష్యం మేం చేరుకున్నప్పటికీ మా నాయకుడు మన మధ్య లో లేరని ఆయన ఆవేదన భరిత స్వరంతో చెప్పారు .ఏది ఏమైనప్పటికీ మా యువనేత రాజా ఆశయ సాధన అయినా కోడుమూరు ప్రగతికి మేమంతా కలిసికట్టుగా కృషి చేసి సాధిస్తాం అన్న నమ్మకం మాలో ఉందన్నారు. కర్నూలు ఎంపీ నాగరాజు మాట్లాడుతూ మనకు ప్రజల్లో మంచి స్థానం ఉంటే పదవులు వాతంతట అవే వస్తాయని. నాడు నేను ఎంపీటీసీగా ఉన్నప్పుడు అవకాశం వస్తే కురువకులానికి చెందిన నన్ను ఎంపీగా గెలిపిస్తామని రాజా నాడే చెప్పారు .నేడు ఆయన కన్న కలలు సహకారం చేస్తూ దస్తగిరి కోడుమూరు ఎమ్మెల్యేగా నేను కర్నూలు ఎంపీగా ప్రజలు మమ్ములను గెలిపించినప్పటికీ మాలో సంతోషం లేదు ఎందుకంటే మా యువనేత ప్రజా హృదయాల్లో నిలిచిపోయారు. మా మధ్యలో నేరన్న నిజాన్ని మేము నేటికి నమ్మలేకపోతున్నాం . కర్నూలు జిల్లా లోఅత్యంత వెనకబడ్డ ప్రాంతాలైన ఆదోని డివిజన్ కోడుమూరు నియోజకవర్గాల ప్రగతికి నిరంతరం శ్రమించే మా యువనేత రాజా ఆశయ సాధనకు నేను కొడు మూరు ఎమ్మెల్యే దస్తగిరి మా నేత విష్ణువర్ధన్ రెడ్డి అందరం కలసిముఖ్యమంత్రి కి ప్రణాళిక బద్ధంగా వివరించి ప్రగతికి బాటలు వేస్తామన్నారు. ఇలాంటి మరెన్నో ఉన్నత పదవులు మా నేత విష్ణువర్ధన్ రెడ్డి అధిరోహించాలని మా అభిమతం. ఆ తర్వాయి కేడీసీసీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు అవసరమయ్యే న్యాయం కోసం తాను పోరాటం చేస్తే దానికి కొందరు నేతలు తనను ఫ్యాక్షనిస్ట్ గా ముద్ర వేయడం

ఎంతో బాధాకరమన్నారు. పచ్చని గ్రామాల్లో ఫ్యాక్షన్ తో విల విలాడితే మానసికంగా ఎంతో బాధపడి నేను ఫ్యాక్షన్ను పల్లెలను దూరం చేసిన ఘనత తనది అని విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు .పార్టీ ఆశయ సాధనకై

నేను ఎంతవరకైనా వెళ్లడానికి సిద్ధమేనన్నారు. ప్రజల కోసం తాను చేస్తున్న కృషితో పాణ్యం ఓర్వకల్, కోడుమూరు, నియోజకవర్గం ప్రజల అండదండలే మాకు శ్రీరామ రక్ష. నేను ప్రజాసేవకు సర్వశక్తులు వడ్డీ పని చేస్తున్నప్పటికీ మా రాజా మరణం నన్ను కలిసి చేసిందని దుఃఖపూరిత స్వరంతో చెప్పారు. తనకు తాను పార్టీకి అండగా నాటి ఎన్టీఆర్ నుండి నేటి లోకేష్ వరకు అండగా నిలిచానని దీంతో ఎన్నో అవస్థలకు వ్యయ ప్రయాసలకు గురైనప్పటికీ మొక్కవోని ఆత్మవిశ్వాసంతో ప్రజల మధ్యలో ఉండి ప్రజా సమస్యలు పరిష్కరించిన ఘనత తనదన్నారు. కర్నూలు జిల్లాలో అత్యంత వెనకబడ్డ ఆదోని డివిజన్ మరియు కోడుమూరు నియోజకవర్గం తో పాటు ఇతర ప్రాంతంలలో అభివృద్ధికి నిరంతరంగా శ్రమించి తమ నేత చంద్రబాబు దృష్టికి తీసుకుని వెళ్లి అమలు కు శ్రమిస్తామన్నారు ఎందుకు నాకు తోడు కోడుమూరు ఎమ్మెల్యే దస్తగిరి ఎంపీ నాగరాజు అందరం సమిష్టిగా సిద్ధంగా ఉన్నామన్నారు .కొన్ని అరాచక శక్తులు కోదుమూరు నియోజకవర్గంలో వ్యతిరేక శక్తులు ఉన్నాయని వాటిని కంట్రోల్ చేయాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. నేను ఇప్పుడే కాదు గతంలో నాటి శిఖామణి నీ కూడా ఎమ్మెల్యేగా చేసిన ఘనత తనది కాదని ఈనాటికి నాకు అండగా ఉన్న నా అభిమానులు అనుచరులు ప్రజలు అని చెప్పడంలో ఆయనలో ఎంతో గొప్పతనం ఉంది. నాపై ఉన్న ఆదరాభిమానాలతో నేటి యువత కూడా నాతో కలిసి నడుస్తుంది అంటే నాకు ఉన్న ప్రజాభిమానం ఎంత గొప్పదో చెప్పగలవి కానిదన్నారు. నేను చెప్పిన వారిని గెలిపించుకొని సంతోషపడాలో

లేక మా రాజా దూరమయ్యారని బాధపడలో అర్థంకాని విపత్కర పరిస్థితి. ఇలా మరెవరికి

కలగాకూడదని ఆ భగవంతున్ని వేడుకుంటున్నాను. కేడీసీసీ చైర్మన్ అన్నది నాకు ముఖ్యం కాదు నేనుపదవుల ఆశతో పార్టీకి పనిచేయలేదు మా పార్టీ అని నమ్మి పనిచేశా. కె డి సి సి చైర్మన్గా రైతాంగా నికి ఎంతో సేవ చేయడానికి అవకాశం ఉండటం వల్ల అధ్యక్షనిగా ప్రమాణ స్వీకారం చేశానన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగిన తన కలవవలసినది గా చెప్పారు. బ్యాంకు ప్రగతికి సిబ్బంది కృషితో వ్యక్తులు చెప్పినట్లుగా మొదటి స్థానాన్ని కైవసం చేసుకుందామని ఆనందోత్సవాల మధ్య ప్రకటించారు. ఈ కార్యక్రమంలో చిన్ననాటి స్నేహితుడు చంద్రప్ప నియోజకవర్గ పరిశీలకుడు రామలింగేశ్వర రెడ్డి ,కే డి.సి.సి బ్యాంక్ సిబ్బంది, రైతులు, విష్ణువర్ధన్ రెడ్డి యువసేన, అభిమానులు పాల్గొన్నారు ...

## మార్గదర్శి - బంగారు కుటుంబం (P4-Policy) కింద పర్వతారోహకుడు సురేష్ కి ఆర్సెల్ మిట్టల్ కంపెనీ ఆర్థిక చేయూత

జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

కర్నూలు, జూన్ 06:

– మార్గదర్శి – బంగారు కుటుంబం (%P4-Policy%) కింద పర్వతారోహకుడు సురేష్ కి ఆర్సెల్ మిట్టల్ కంపెనీ వారి ద్వారా రూ. 4 లక్షల ఆర్థిక సాయానికి సంబంధించిన చెక్ ను జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అందించారు.శుక్రవారం కర్నూలు జిల్లా గోనెగండ్ల మండలానికి చెందిన సురేష్ బాబు అనే పర్వతారోహకుడికి మార్గదర్శి – బంగారు కుటుంబం (%P4-Policy%) కింద ఆర్సెల్ మిట్టల్ కంపెనీ వారు అందించిన రూ.4 లక్షల చెక్కును జిల్లా కలెక్టర్ అందచేశారు..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పి 4 పాలసీ కింద రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శి – బంగారు కుటుంబం ద్వారా పేదలను ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటోందన్నారు.. ఇందులో భాగంగా పర్వతారోహకుడు జి. సురేష్ బాబు కు ఆర్సెల్ మిట్టల్ కంపెనీ ద్వారా ఆర్థిక సాయం అందించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు రాజా మహేంద్రనాథ్, ఆర్సెల్ మిట్టల్ కంపెనీ ప్రతినిధులు లక్ష్మీకాంత్, శ్రీధర్, సి.పి.ఓ హిమ ప్రభాకర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## డిఎస్సి పరీక్షలను పొరపాట్లకు తావు లేకుండా పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా

కర్నూలు, జూన్ 06:

డిఎస్సి పరీక్షలను పొరపాట్లకు తావు లేకుండా పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.రాష్ట్రవ్యాప్తంగా జూన్ 6 నుండి 30 వ తేదీ వరకు డిఎస్సి పరీక్షలు నిర్వహిస్తున్న నేపథ్యంలో, స్థానిక జి.పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.. అక్కడ కల్పించిన వసతులను, పరీక్ష నిర్వహణను, బందోబస్తును పరిశీలించారు. అభ్యర్థులకు ఏమాత్రం ఇబ్బంది కలగకుండా అన్ని వసతులను కల్పించాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టంగా బందోబస్తును ఏర్పాటు చేయాలని కలెక్టర్ పోలీస్ అధికారులను ఆదేశించారు..జిల్లాకు సంబంధించి మొత్తం 17 సెంటర్ లలో డిఎస్సి పరీక్షలు జరుగుతున్నాయని, మొత్తం 55 వేల 177 మంది అభ్యర్థులు ఈ పరీక్షలకు హాజరు అవుతున్నారని కలెక్టర్ తెలిపారు..జిల్లా కలెక్టర్ వెంట డిఈఓ శామ్యూల్ పాల్ పాల్గొన్నారు..

